**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు
అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై
పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే
సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో
సంచలనం సృష్టిస్తున్న
విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో
గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే
సం॥ సెల్ నెం: 97003 70499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 11-02-2025 | సంపుటి : 11 సంచిక : 34 | పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి
ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం
హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల
అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి
చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి
బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి





అమరావతి,ఫిబ్రవరి10: స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ ఆక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కవ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు.

## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్ కల్యాణ్

అమరావతి,ఫిబ్రవరి10: చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు



లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీవ్‌సింగ్ ట్వీట్

ధన్యవాదాలు తెలిపిన పవన్‌కల్యాణ్

అమరావతి,ఫిబ్రవరి10: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు

పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది.

## రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్..



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రజా ప్రతినిధుల కేసుల విచారణ వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొన్ని రాష్ట్రాలలో ఇంకా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయకపోవడంపైనా అసహనాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను మార్చి4కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వాజ్యాన్ని అనుమతించి సుప్రీం కోర్టు ఈరోజు (సోమవారం) విచారణ చేపట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్‌మోహన్‌ల ధర్మాసనం విచారణ జరిగింది.అమికస్‌క్యూరీ విజయ్ అన్సారియా దాఖలు చేసిన స్టేటస్ నివేదికను ధర్మాసనం పరిశీలించింది. తన నివేదికలో పేర్కొన్న అనేక విషయాలను కోర్టుకు అమికస్‌క్యూరీ నివేదించింది. "42 మంది ప్రస్తుత లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. కొన్ని చోట్ల 30 ఏళ్ల నుంచి ప్రజా ప్రతినిధులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలో చాలా రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధుల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఇప్పటికీ లేవు. మిగిలిన కేసులతో కలిపి విచారణ చేస్తున్నారు తప్ప... ప్రాధాన్యత కూడా ఇవ్వడం లేదు. దేశంలో ప్రజా ప్రతినిధుల కేసులు పెండింగ్‌లో ఉండటానికి ప్రత్యేకంగా విచారించే కోర్టులు లేకపోవడం ఒకటి. నిందితులుగా ఉన్న వారు ఏళ్ల తరబడి కోర్టుల్లో విచారణకు హాజరుకావడం లేదు.. ఇది మరో కారణం. సాక్షులకు ఏళ్ల తరబడి సమన్లు జారీ చేయడం లేదు, వారెంట్లు అందించకపోవడం మరో కారణం. దేశంలో దాదాపు అన్ని చోట్ల ఇదే రకమైన పరిస్థితి ఉంది. ఢిల్లీ లాంటి చోట్ల ప్రత్యేక కోర్టులు ఈ కేసులు విచారిస్తున్నా.... చాలా రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నంగా ఉందని" అమికస్‌క్యూరీ తెలిపారు. హైకోర్టులకు ఈ కేసుల వివరాలపై నివేదిక కోరినా... సరిగా స్పందించక పోవడంతో అందుబాటులోకి వచ్చిన వివరాలతో నివేదిక అందించినట్లు అమికస్‌క్యూరీ పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు ఉంటే 4వ తరగతి ఉద్యోగిగా అనర్హులు అవుతారని కానీ ప్రజా ప్రతినిధులుగా ఎలా అని ధర్మాసనం ప్రశ్నించింది.

## తిరుపతి లడ్డూ ఆరోపణలతో ఇరుక్కున్న బాబు

బయట పడేందుకు నానా తంటాలు: అంబటి

గుంటూరు,ఫిబ్రవరి10: తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ది పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది.తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది.ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు.దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ది పొందాలనుకున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అబద్దాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. అబద్దాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి,

# సంపాదకీయం

మంగళవారం 11-02-2025


## ఇక దేశంలో బీజేపీయేనా

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది. ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి ఢిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి.ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.

# మేడారం తర్వాత లింగమంతులస్వామి జాతరే

నల్గొండ, ఫిబ్రవరి 11, యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఈ నెల 16న జాతర ప్రారంభమై ఫిబ్రవరి 20వ తేదీతో ముగియనుంది.జాతర ఏర్పాట్ల నిమిత్తం ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయిస్తూ ఇటీవలే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒక్క తెలంగాణ నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు అధికారులు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లా కేంద్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్?విజయవాడ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దురాజ్ పల్లి గ్రామం ప్రక్కనే 'పాలశేర్లయ్యగట్టు' అని పిలుచుకునే గొల్లగట్టుపైన ఈ జాతర జరుగుతుంది. సుమారు 1000ఏళ్లుగా ఈ జాతర జరుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. శివుడినే లింగమంతుల స్వామిగా, శక్తి స్వరూపిణిగా చౌడమ్మను భక్తులు కొలుస్తారు.వాస్తవానికి ఎదురుగా ఉన్న ఉంద్రుకొండ పైన రెండు గుడులను కట్టి శివునికి నైవేద్యంతోను, చౌడమ్మకు జంతు బలులతోను ఈ జాతరను నిర్వహిస్తారు. ఇప్పటికీ పెద్దగట్టు గిరిదుర్గంపై ఈ గుడులున్నాయి. అందుకే దీనిని 'పెద్దగట్టు జాతర అని కూడా అంటారు. అయితే కొన్ని కారణాల వల్ల ప్రస్తుతం జాతరను నేటి పాలశేర్లయ్య గట్టుకు మార్చారు. సూర్యాపేట జిల్లా పెద్దగట్టు జాతరలో లింగమంతుల స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తారు.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతర గురించి స్థానికంగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. స్థానిక పురాణాల ప్రకారం, రాష్ట్రకూట రాజవంశానికి చెందిన ధ్రువుడు తన పేరు మీద ఇక్కడ ఒక గ్రామాన్ని నిర్మించాడని, అది తరువాత దురాజ్‌పల్లిగా మారిందని చెబుతారు. కాకతీయుల కాలంలో ఉంద్రు కొండపై శివకేశవ ఆలయాలు ఉండేవి. ఇక్కడ వార్షిక ఉత్సవాలు చాలా ఘనంగా జరిగేవి. ఈ ఉత్సవాల సమయంలో తన పూజ కోసం కొండపైకి వచ్చిన ఒక గర్భిణీ స్త్రీ జారిపడి మరణించింది. ఈ సంఘటనతో చలించిన ప్రభువు భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి పాలశేర్లయ్య గట్టుపై లింగమంతులస్వామిగా కనిపించాడని స్థానిక ప్రజలు చెబుతారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు దిష్టిపూజ ఉత్సవం జరుగుతుంది. మాఘశుద్ధ పాడ్యమి తర్వాత రెండవ ఆదివారం నాడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చీకటిపాలెం నుండి దిష్టిపూజ కుంభాన్ని దేవరపేటకు తీసుకువస్తారు. మకరతోరణం, ఇతర ఆభరణాలను సూర్యాపేట నుండి పెద్దగట్టుకు తీసుకువచ్చి అలంకరిస్తారు. ప్రతి ఆదివారం, సోమవారం పూజలు జరుగుతాయి. ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుంది.యాదవుల వంశ దేవత అయిన చౌడమ్మ ఆలయాలు సూర్యాపేట, దురాజ్‌పల్లి, పెన్‌పహాడ్ గ్రామాలలో తప్ప మరెక్కడా కనిపించకపోవడం గమనార్హం. పండుగలో భాగంగా ఒక పొట్టేలును తీసుకువచ్చి, పువ్వులు, పసుపు, కుంకుమలతో పూలమాలలు వేసి దేవుడు దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు.లింగమంతు స్వామి శాఖాహారి కాబట్టి తనకు నైవేద్యాలు సమర్పిస్తారు. ఇతర దేవతలకు జంతుబలులు ఇస్తారు. భక్తులు పండుగకు ఒక రోజు ముందు వస్తారు. పురుషులు ఎర్రటి బట్టలు ధరిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటారు. దిలేం బల్లెం శబ్దాల మధ్య నడుస్తారు. "ఓ లింగా.. ఓ లింగా" అని అరుస్తారు. మహిళలు తడి బట్టలు ధరించి, పసుపు, కుంకుమ, పూల దండలు, ధూపం కర్రలతో అలంకరించబడిన మండ గంపను తలపై వేసుకుని నడుస్తారు. పిల్లలు లేని స్త్రీలు బోనం కుండను తీసుకువెళతారు. పిల్లలు లేనివారు స్నానం చేసి తడి దుస్తులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తే, భగవంతుని దయతో వారికి పిల్లలు కలుగుతారని నమ్ముతారు.

# బరిలో ఉంటామన్న కడియం శ్రీహరి



వరంగల్ , ఫిబ్రవరి 10, పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.కొద్దిరోజులుగా తమ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టు, సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతోంది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని.. ఆ ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని చెబుతోంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పట్టుదలని విక్రమార్కుడి లాగా న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తున్నారు.కానీ అదే తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితిలోకి రెండు పర్యాయాలు ఎందుకు ఆహ్వానించారో మాత్రం కేటీఆర్ చెప్పడు. పైగా దానిని ప్రజాస్వామ్య విజయంగా చెబుతుంటాడు. 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకోవడానికి నాడు భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ రాజకీయ పునరేకీకరణగా అభివర్ణించారు. అంతేకాదు అది రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకు నాంది పలికిందని జబ్బలు చేర్చుకున్నారు. పైగా ఎమ్మెల్యేలను ఆయా పార్టీలు కాపాడుకోవాలని.. మా విధానాలు నచ్చి వారు మా పార్టీలో చేరితే మేము ఎందుకు వద్దంటామని కెసిఆర్ సుభాషితాలు చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టి కోర్టులలో కేసులు వేసి.. ప్రజాస్వామ్య సూత్రాల గురించి వల్లిస్తున్నారు. అదేంటో అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి పూర్తిగా ప్రజాస్వామ్య ధోరణిలో వెళ్తుంది. అదే అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించిందో ఆ పార్టీ పెద్దలు మర్చిపోయారు కాబోలు. ఇటీవల కేటీఆర్ ఢిల్లీ వెళ్ళినప్పుడు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ విమర్శలు చేశారు..పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. పారిపోయే పరిస్థితి అసలే లేదని తేల్చి చెప్పారు. ఫిరాయింపులపై మాట్లాడే అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎక్కడిదని ఆయన అన్నారు.. గడచిన పది సంవత్సరాలలో 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితి లోకి చేర్చుకొని.. మంత్రులను చేసిన ఘనత ఎవరిదని ప్రశ్నించారు.." ప్రజాస్వామ్య విలువల గురించి భారత రాష్ట్ర సమితి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ భయపడేది లేదు. నేను ప్రజల మనిషిని. ప్రజల్లో ఉన్న మనిషిని. ఎన్నికలను కచ్చితంగా ఎదుర్కొంటాను. కచ్చితంగా ప్రజల మెప్పు మరోసారి పొందుతాను. అందులో అనుమానం లేదు. నేను ప్రజలలో నుంచి వచ్చిన నాయకుడిని. రబ్బర్ స్టాంప్ నాయకుడిని కాదు.. నాకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్నో పదవులు అనుభవించాను. అన్నింటికీ న్యాయం చేశాను. ఇప్పుడు కూడా నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేస్తూనే ఉన్నాను. ఇలాంటి ప్రతి ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని" కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు భారత రాష్ట్రపతి వరంగల్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించింది. అయితే దానిని తప్పుపడుతూ కడియం కావ్య.. తాను భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేయలేనని.. ఆ పార్టీలో ఉండలేనని.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలో తాను కొనసాగలేనని కేసీఆర్ కు లేఖ రాసింది. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించింది..

# చిలుకూరు బాలజీ ప్రధానార్చకులు రంగరాజన్ పై విచక్షణారహిత దాడి..



హైదరాబాద్ , ఫిబ్రవరి 11, తెలంగాణలో ప్రముఖ ఆలయమైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, టెంపుల్ ప్రొటెక్షన్ మూమెంట్ ఫౌండర్ రంగరాజన్ అతని తండ్రి సౌందర్య రాజన్ లపై దాడి జరిగింది. శుక్రవారం జరిగిన దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హిందూ ధర్మం, ఆలయాల వ్యవస్థపై జరుగే దాడులను నిత్యం ప్రశ్నిస్తూ.. రంగరాజన్ ప్రజల్లో అవగాహన కల్పిస్తుంటారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగం మారేసి.. తరాలుగా వారి ఆధీనంలోని చిలుకూరు ఆలయంలో ప్రధానార్చకులుగా పూజాక్రతువులు నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రంగరాజన్ సుపరిచితులు.. అలాంటి వ్యక్తిపై దాడి జరగడం సంచలనంగా మారింది. వివిధ వర్గాలు, సంఘాలు.. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఆలయ ప్రాంగణంలోని రంగరాజన్ ఇంట్లోకి రాత్రివేళ చొరబడిన దుండగులు.. ఆయన, వృద్ధులైన ఆయన తండ్రి పై విచక్షణారహితంగా దాడి చేసి, గాయపరిచారు. ఈ ఘటనకు సంబంధించి.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో.. ఈ దాడి ఘటన వెలుగులోకి వచ్చింది. ఇ?ద ఘటనకు సంబంధించిన ఓ వీడియో సైతం బయటకు వచ్చింది. దాంతో.. అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన రంగరాజన్ గారిపై దాడిని రెండు రోజులు అవుతున్న బయటకు రాకుండా గోప్యంగా ఉంచడంపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రంగరాజన్ సైతం ఈ విషయంపై పూర్తి వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. తమపై దాడి జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేశామని మాత్రమే వెల్లడించారు. అంతకు మించి తాను ఇంకేమి మాట్లాడను అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన పోలీసులు దాడి కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. దాడికి పాల్పడిన వారిలో వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు తెలుపుతామని, నిందితులను అదుపులోకి తీసుకుంటామని ప్రకటించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి వచ్చిన కొందరు.. రామ రాజ్యాం స్థాపనకు మద్ధతివ్వాలని కోరారు. అందుకు ఆయన నిరాకరించడంతో వారు వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన కుమారుడిపైనా దాడికి పాల్పడ్డారు అని తెలిపారు.రంగరాజన్, సౌందర్య రాజన్ లపై దాడి విషయమై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా?యి. దాడికి? పాల్పడిన వాళ్లు, అందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సున్నితమైన వ్యవహారం కావడం, హిందూ సంఘాలు, కార్యకర్తలు.. నిరసనలకు దిగే అవకాశం ఉండడంతో పోలీసులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. దాడులకు కారణమైన వాళ్లను పట్టుకునే పనిలో ఉన్నారు.హిందూ సమాజాన్ని భక్తి మార్గం వైపు నడిపించడంలో, వివిధ సమస్యలపై తనదైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంలో చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ ముందుంటారు. రాష్ట్రంలో ఎక్కడ సనాతన ధర్మానికి ఇబ్బంది కలిగినా తాను ముందుంటానని చెబుతుంటారు. అలాంటి వ్యక్తిపై దాడితో.. ఆయా వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

### మహాకుంభమేళాలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రయాగ్ రాజ్,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళాలో పాల్గొన్నారు. ఉదయం గం. 5.10 నిమిషాలకు ప్రయాగరాజ్ లోని సంగం ఘాట్ లో పుణ్యస్నానం ఆచరించారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలని సంగం ఘాట్ లో ప్రత్యేక పూజలు చేసినట్లు మంత్రి తెలిపారు, × మంత్రికి వేదపండితులు వేదాశ్వీర్వచనం ఇచ్చారు.

## స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

హైదరాబాద్ , ఫిబ్రవరి 11,స్థానిక ఎన్నికల సమరానికి తెలంగాణ సిద్ధం కాబోతుంది..! ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా ప్రకటన రానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే షెడ్యూల్ వెల్లడయ్యే సూచనలు ఉన్నాయి.స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేసే పనిలో పడింది. ఇదే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా?. పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ చూస్తున్నాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే? మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే? పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

స్థానిక ఎన్నికలు – ముఖ్యమైన అంశాలు:

రాష్ట్రంలోని గ్రామపంచాయతీల్లోని సర్పంచ్ లో పదవీ కాలం గతేడాది జనవరి 31వతో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది.పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ? ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది.ఈ ఫిబ్రవరి నెలలోనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అకాశం ఉంది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయా..? లేక పంచాయతీ ఎన్నికలు ఉంటాయా..? అనే దానిపై ప్రకటన వెలువడాల్సి ఉంటుంది.

# తెలుగువారికి తరిగిపోని మధురామృతం అందించిన గానగంధర్వుడు ఘంటసాల



ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం

## -నేడు ఘంటసాల వర్ధంతి

నెలకొల్పుతున్నాయి. ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ.8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్రి ఘంటశాల గురించి తెలుసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్రి చాలా పేదవారు కావడంతో భోజన వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు. 1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ.2/-లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు. 1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969-72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, ఆమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. ఘంటశాల గొంతు నుండి జాలువారిన భగవద్గీత శ్లోకాలు నేడు పార్థివ దేహాల వద్ద ఆలపించే పాటలుగా మారాయి. 1974 నాటికి అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూసాడు.

# పాపం...బండ్లగణేష్..



హైదరాబాద్ ఫిబ్రవరి 10, బండ్ల గణేష్ ఈ పేరుతో పరిచయం అక్కర్లేదు. ఆయన స్పీచులు, మాటలు, పంచ్‌లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిన విషయమే. తను స్టేజ్ ఎక్కితే చాలు పూనకాలు వచ్చేస్తాయి. తన చేతికి మైక్ దొరికితే పంచుల వర్షం కురిపిస్తుంటారు. ఇక సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కౌంటర్లు వేస్తుంటారు. ఆడియో కాల్ లీక్‌లతో కాంట్రవర్సీల్లో ఇరుకుతుంటారు. ఇక కొన్ని సార్లు ట్విట్టర్లో తన బాధను, ఆవేదనను వ్యక్తం చేస్తుంటారు. ఒక్కోసారి బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన ట్వీట్లు సంచలనంగా మారిపోయి.. వివాదాలకు కారణం అవుతుంటాయి. అయినా ఆయన తగ్గేదేలే అంటారు. ముఖ్యంగా అప్పట్లో ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో ఎంతటి చర్చనీయాంశంగా మారిపోయాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయాన్ని ఆయన సరిలేరు మీకెవ్వరు సినిమాలో సందర్భానుసారం వచ్చే డైలాగులో కూడా చెప్పుకొచ్చారుటైం బాలేకపోతే తాడే పామై కరొవచ్చు అనే సామెత బండ్ల గణేష్ కు కరెక్టుగా సరిపోతుంది. మన టైం నడిచినప్పుడు శత్రువు కూడా శభాష్ అని పొగుడుతుంటారు. అదే టైం బ్యాడ్ అయితే నిక్కరు వేసుకోవడం రానోడు కూడా సూటూ బూటూ ఎలా వేసుకోవాలో క్లాసులు పీకుతుంటారు. ఆ మధ్య 'గేమ్ ఛేంజర్' సినిమా సంక్రాంతికి రిలీజ్ అయి డిజాస్టర్ కావడంతో డైరెక్టర్ శంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.. కీ ప్యాడ్ ఫోన్ నుంచి యాపిల్ 16వ వెర్షన్‌లోకి వచ్చేశామన్నారు.. ఫోన్ అప్డేట్ కాకపోతేనే అప్ డేట్ కాలేదని తెగ ఫీల్ అయిపోతాం. మనిషి అప్డేట్ కాకపోతే ఎట్టా.. 20 సంవత్సరాల ముందు నోకియా వాడాను.. నాకు అదే సెంటిమెంట్.. అది బ్లాక్ బస్టర్ ఫోన్ అంటే కుదరదు. ప్రతి మనిషి.. ప్రతి హీరో.. ప్రతి డైరెక్టర్.. ప్రతి నిర్మాత అప్డేట్ కావాల్సిందే అంటూ కామెంట్ చేశారు. అవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయిమరో సందర్భంలో జీవితంలో ఎవరిని నమ్మొద్దు మిమ్మలను మీరే నమ్ముకోవాలని సూచించారు. ఎవరి దగ్గర నుంచైనా సాయం ఆశిస్తే బిచ్చగాల్లలా చూస్తారంటూ సూక్తి వాక్యాలు కూడా చెప్పారు. కొన్నాళ్లుగా బండ్ల గణేష్ అయితే ఇకపై పూర్తిగా సినిమాల మీదే తన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అవుతుంది. అందులో తాను ఇన్నేళ్ల తర్వాత ఏదో వైరాగ్యం తెచ్చుకున్నట్లు అనిపిస్తున్నారు. నా తలరాత నేను ఏం మాట్లాడినా అలా జరుగుతుందంటూ చెప్పుకొచ్చారు. ఇంత వైరాగ్యం ఎందుకొచ్చింది బండ్లన్న అంటూ ఆయన అభిమానులు కామెంట్స్ చేశారు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ హంగామాలో బండ్లన్న మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి ఇంతలోనే ఇలా వైరాగ్యంలో మాట్లాడడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# మణిపూర్ లో ఏం జరుగుతోంది...

ఇంపాల్, ఫిబ్రవరి 10, కొంతకాలంగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో దారుణమైన అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి.. అక్కడ ఉన్న రెండు తెగలు ఒకరిపై ఒకరు దాడు లు చేసుకుంటున్నారు. పరస్పరం దాడి చేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ అల్లర్లు అంతకంతకు పెరగడంతో అంతర్జాతీయ సమస్యగా మారిపోయింది. ఈ అలర్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తీవ్రంగా ఇరకాటంలో పెట్టాయి. ఈ విషయంపై చర్చకు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టు పట్టింది. పార్లమెంట్, రాజ్యసభను స్తంభింపజేసింది. రోజుల తరబడి ఈ విషయంపై పార్లమెంటులో రచ్చ జరగడంతో భారతీయ జనతా పార్టీకి సమాధానం చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. అక్కడ అల్లర్లను తగ్గించడానికి భారతీయ జనతా పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరికి ఇంటర్నెట్ సేవలను కూడా స్తంభింపజేసింది. గత ఏడాది మణిపూర్ ప్రాంతంలో చోటు చేసుకున్న అల్లర్లలో దారుణం జరిగింది. ఓ వివాహితను వివస్త్రను చేసి ఊరేగించిన తీరు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ ఘటనను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించాయి. అయితే ఈ ప్రభావం 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించింది. బిజెపి తక్కువ సీట్లు గెలుచుకోవడానికి ఈ ఘటన కూడా ఒక కారణమైంది. అయితే మణిపూర్ మరకను తుడిచి వేయడానికి బిజెపి అధినాయకత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. అయితే మణిపూర్ ప్రాంతంలో ఇప్పటికీ అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో.. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఇదే అదునుగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సరికొత్త ఎత్తు వేసింది. మరి ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటిస్తామని శనివారం వెల్లడించింది. అవిశ్వాసం ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన నేపథ్యంలో.. ఆదివారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఈ నిర్ణయం తీసుకున్నారు.. మణిపూర్ ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్టు ఆయన ప్రకటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. తన రాజీనామా లేఖను గవర్నర్ అజయ్ భల్లాకు పంపించారు. కాగా, ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఒక్కరోజులోనే బిజెపి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయడం విశేషం. ఇది నైతికంగా కాంగ్రెస్ పార్టీకి కాస్త ఉపశమనం కలిగించింది. అయితే బీరెన్ సింగ్ రాజీనామా చేసినంతమాత్రాన మణిపూర్ విషయాన్ని అంత సులువుగా వదిలిపెట్టబోమని.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీపై ఉందని.. అప్పటిదాకా ప్రభుత్వాన్ని తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.." సోమవారం మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించిన తర్వాత.. మణిపూర్ ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఇది నైతికంగా మేము సాధించిన విజయం. కాకపోతే ఇందులో రాజకీయాలు చూసుకోవడం లేదు. మణిపూర్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని మేము కోరుకుంటున్నాం. బిజెపి అధినాయకత్వం ఆదేశాగా అడుగులు వేయకపోతే ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతను మేము నిర్వర్తిస్తాం. కచ్చితంగా ఉద్యమాలు చేస్తామని" కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## సమ్మెకు సిద్దమయిన ఆర్టీసీ మజ్దూర్ యూనియన్

హైదరాబాద్,రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ సమస్యపై ఎన్ని మార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా ఎటువంటి సమాధానం రాకపోవడంతో సమ్మె కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరుగుతుందని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి పిలుపునిచ్చారు. గత 15 రోజులు క్రితం ఆర్టిసి ఎండి సజ్జనార్ కు వినతి పత్రాలు సమర్పించడంతో మంత్రి, ఉన్నతాధికారులతో సమీక్షించి వివరిస్తానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ధ్వజమెత్తారు. 2 వేల 7 కోట్ల ఆర్టిసి కార్మికుల డబ్బులను ప్రభుత్వం తీసుకొని మొండి చేయి చూపిస్తుందని మండి పడ్డారు.

# ఢిల్లీ సీఎం ఎవరు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10, నెంబర్ వన్ పర్వేష్ సింగ్ వర్మ. ఢిల్లీ సీఎం రేసులో ఈయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ. ఆయన వరుసగా రెండు సార్లు పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన 5.78 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఇది ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద విజయం. ఈసారి న్యూఢిల్లీ అసెంబ్లీ సీటులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను 4,099 ఓట్ల తేడాతో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు పర్వేష్ వర్మ. ఇక పర్వేష్‌కు బాల్యం నుంచి ఖీూాతో అనుబంధం ఉంది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన పర్వేష్ వర్మను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రైతు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రయత్నించవచ్చనే వాదన వినిపిస్తోంది. ఇక పశ్చిమ యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అత్యంత బలమైన జాట్ సామాజిక వర్గానికి చెందిన నేత పర్వేష్. ఈయనను సీఎం చేస్తే?ఆయా రాష్ట్రాల్లోని జాట్ సామాజిక వర్గాన్ని బీజేపీ తనవైపునకు తిప్పుకునే చాన్స్ ఉంటుంది. ఇక గెలిచిన వెంటనే అమిత్ షాను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు పర్వేష్. ఇది కూడా ఆయనకు కలిసివచ్చే అంశమే.ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న రెండో పేరు సతీష్ ఉపాధ్యాయ్. ఢిల్లీ బీజేపీ ప్రెసిడెంట్‌గా చేసిన అనుభవం ఈయనకు ఉంది. ఈయన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నేత. ప్రస్తుతం ఎన్డీఎంసి వైస్ చైర్మన్‌గా ఉన్నారు. పరిపాలనా అనుభవం కూడా ఉంది. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉంది. ఢిల్లీలో 12 నుంచి 14 శాతం బ్రాహ్మణులు ఉంటారు కాబట్టి?ఈయన పేరు కూడా అధిష్టానం పరిశీలనలో ఉంది.ఇక ఈ రేసులో వినిపిస్తున్న మూడో పేరు ఆశీష్ సూద్. ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీకి పంజాబీ ఫేస్ ఈయన. పార్టీలో పంజాబీలకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్, జమ్మూ కాశ్మీర్ సహ-ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేశారురేసులో నెంబర్ 4?జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన నేత. ఈయనకు ఖీూాతో సత్సంబంధాలున్నాయి.ఇక ఈ రేసులో వినిపిస్తున్న ఐదో పేరు విజేందర్ గుప్తాది. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఈయన, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా ఉన్నప్పటికీ, ఈయన గెలిచారు.ఇక ఢిల్లీ సీఎం రేసులో మంజీందర్ సింగ్ సిర్సా పేరు కూడా వినిపిస్తోంది. 2013, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ టికెట్‌పై విజయం సాధించారు. తర్వాత రాజౌరి గార్డెన్ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2021లో శిరోమణి అకాలీదళ్‌ను వీడి బీజేపీలో చేరారు. ఢిల్లీలోని సిక్కు సమాజానికి అండగా నిలిచారు. మంజీందర్ సింగ్ సిర్సాకు సీఎంగా అవకాశం ఇస్తే?పంజాబ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీకి అవకాశం దక్కుతుంది. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.


# కేసీఆర్ మౌన వ్యూహం ఏమిటో...



హైదరాబాద్, ఫిబ్రవరి 11, )పదిహేనేళ్లుగా అక్కడ గులాబీ గుబాళింపు ఓ రేంజ్ అన్నట్టు..! ఏ ఎన్నిక జరిగినా కారే దూసుకుపోయేది. కట్ చేస్తే ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో తర్జన భర్జన పడుతోంది ఉద్యమ పార్టీ. ఇంతకీ ఆ ఎన్నికేంటి? పింక్ పార్టీ సైలెన్స్‌కు కారణమేంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజపరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టుకొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.మరోవైపు బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి త్వరలోనే ఎన్నికలు వస్తాయని శ్రేణులు సిద్దంగా ఉండాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ విషయం పట్టించుకోకుండా అసెంబ్లీ ఉప ఎన్నికలకు రెడీగా ఉండండి. స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా ఉండండి అంటూ చెబుతున్నారట చిన్న బాస్. ప్రత్యర్థులతో కలబడి నిలబడాల్సిన సమయంలో కాడెత్తేసే విధంగా మాటలు చెప్పడం వెనక దాగిఉన్న మర్మమేంటి అనేది హాట్ టాపిక్ అయింది.పార్టీ పెద్దలు వేదికల మీద చెబుతున్న దానికి గ్రౌండ్‌లో ఉన్న రియాల్టీకి సరిపోవడం లేదట. లేకపోతే పార్టీకి గుండెకాయ లాంటి చోట జరుగుతున్న ఎన్నికలను గులాబీ పార్టీ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తుంది..? టైట్ ఫైట్ ఇవ్వాల్సిన చోట పెద్ద లీడర్లు లైట్ అన్నట్టుగా ఎందుకు ఉంటున్నారు అనేది అర్దంగాక క్యాడర్ బుర్రలు హీటెక్కుతున్నాయట..ఎన్నికలు వచ్చాయంటే కారు పార్టీ టికెట్ కోసం ఓ రేంజ్‌లో పోటీ ఉండేది. ఆ పార్టీకి స్ట్రాంగ్ జోన్‌గా పరిగణించే ఉత్తర తెలంగాణలో అయితే టికెట్ వస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉండేది. దానికి తగ్గట్టుగానే ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి ఇతర పార్టీలకు మధ్యే పోటీ అన్నట్టుగా ఉండేది. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. గత రెండు దశాబ్దాలుగా చాంపియన్ గా ఉన్న గులాబీ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయాలంటే గుబులు మొదలయిందట.ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగకపోవడంపై పలు రకాల చర్చలు జోరందుకున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సహా హరీష్, కేటీఆర్, కవితలు ఈ స్థానం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం .సమకాలీన రాజకీయాల్లో సమర్ధవంతమైన స్ట్రాటజీ ఉన్న నేతగా కేసీఆర్‌కు పేరుంది. సర్వేలు, ఒపినీయన్స్ ఆధారంగా పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగుతాడనే పేరున్న వ్యూహకర్త, ఎన్నికల్లో పోటీకి వెనుకంజ ఎందుకు వేస్తున్నారనేది డాలర్ల ప్రశ్నగా మిగిలింది. వరుస ఓటముల ప్రభావం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల స్థానం ఎన్నికలపై పడిందట. అదీగాక పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం కూడా అధినేత అనాసక్తిగా ఉండటానికి ఓ కారణమంటున్నారు నేతలు.గత మూడు నెలల నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ తరపున కూడా పలువురు లేకపోవడంతో పోటీద్దాం అనుకున్నవారు సైలెంట్ అయ్యారు. కాంగ్రెస్ తన ఆనవాయితికి భిన్నంగా ఈసారి నామినేషన్ల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారిని బరిలో దింపేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ నేతలు ప్రయత్నాలు చేశారట.

# కొత్త రేషన్ కార్డులపై గందరగోళం..

హైదరాబాద్ , ఫిబ్రవరి 11, తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి.. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా పౌరసరఫరాల శాఖ ఈసేవ డైరెక్టర్‌కు కూడా లేఖ రాసింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా అన్ని మీసేవ కేంద్రాల్లో స్వీకరించాలని లేఖలో పేర్కొంది. ఈమేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు మీ సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇచ్చింది. శనివారం ఉదయం వరకు ఆప్షన్ ఉంది. శనివారం ఉదయం ఈ ఆప్షన్ మాయమైంది. అప్పటికే అర్హులు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. అయితే ఆప్షన్ తొలగించిన విషయం తెలియని మీసే వకేంద్రాల నిర్వాహకుల దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నించారు. తర్వాత ఆప్షన తొలగించిన విషయం గుర్తించి విషయం చెప్పడంతో అందరూ నిరాశగా వెనుదిరిగారు. దీనిపై సివిల్ సప్లయ్స్



అధికారులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజావాణి దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తామని తెలిపారు. ఈ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ చేయించడం తమ ఉద్దేశమన్నారు. ఇక ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో ఏమైనా మర్పులు, చేర్పులు ఉంటే మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి డిజీ లాకర్

విజయవాడ, ఫిబ్రవరి 10,డిజిటల్ సేవలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కేంద్రీకృత డేటా సిస్టమ్ ద్వారా పౌరులకు అత్యుత్తమమైన సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ లోనే ముఖ్యమైన డాక్యుమెంట్లను పొందేలా చర్యలు తీసుకుంటోంది. మరిన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు డేటా వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు అనుబంధంగా మరిన్ని సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ ఫోన్లలోనే ముఖ్యమైన పత్రాలను పొందేలా సరికొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది.ముఖ్యమైన ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పించాలని యోచిస్తోంది. ఇందుకోసం అన్ని విభాగాలను ఒకే వేదికపై తీసుకువచ్చేలా కేంద్రీకృత డేటా వ్యవస్థను రూపొందించేలా కసరత్తు మొదలుపెట్టింది.విద్యార్హతలు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో సహా అన్ని డాక్యుమెంట్లను మొబైల్ ఫోన్ లోనే అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఓ ప్రకటనలో తెలిపారు.''సమీప భవిష్యత్తులో పౌరులు తమకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బదులుగా, వారి డాక్యుమెంట్లన్నీ వారి మొబైల్ ఫోన్లలో డిజిటల్ రూపంలో లభిస్తాయి" అని కాటమనేని చెప్పారురాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)? ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను ఏకీకృతం చేయడానికి పెద్ద "డేటా లేక్" ను ఏర్పాటు చేస్తోందని కాటమనేని భాస్కర్ చెప్పారు. "ప్రస్తుతం ప్రభుత్వంలో కేంద్రీకృత డేటా వ్యవస్థ లేదు. అనేక శాఖల వద్ద డేటా ఉన్నప్పటికీ? అది ఇంకా ఏకీకృతం కాలేదు" అని ఆయన పేర్కొన్నారు.పౌరులకు వివిధ సేవలను అందించడంలో మొదటి దశలో? ప్రభుత్వం ఇటీవల మెటా సహాయంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 163 సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో పౌరులకు అవసరమైన అన్ని సేవలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారానే అందుబాటులోకి వస్తాయని భాస్కర్ వివరించారు.తదుపరి దశలో పౌరులు వారి ధృవీకరణ పత్రాలను డిజిలాకర్లలో భద్రపరిచే సదుపాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భాస్కర్ తెలిపారు. డాక్యుమెంట్లను పొందడానికి వారు వాట్సాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చన్నారు. సురక్షితంగా వీటిని పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి? శాఖల మధ్య వేగవంతమైన డేటా ఇంటిగ్రేషన్ కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వాట్సాప్ ద్వారా పౌరులకు మూడు ప్రధాన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు.ప్రతి శాఖకు రెండు రోజుల్లో చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీవో)ను నియమించాలని ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ఆర్టీజీఎస్ డేటా లేక్ ద్వారా శాఖల వారీగా డేటాను పంచుకునే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 10,ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల (విశాఖపట్నం, విజయనగం, శ్రీకాకుళం) ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి.. రోజు రోజుకు పెరుగుతోంది. అయితే రాజకీయ పార్టీలు డైరెక్ట్‌గా పోటీ చేయటం లేదు. కానీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయి. అధికార టీడీపీ, బీజేపీలు అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, వైసీపీ, జనసేన మాత్రం ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్ధతు ప్రకటించడంతో.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ వేడి మొదలైంది.ఈ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో.. టీడీపీ, బీజేపీ చెరో అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి పార్టీలన్నీ రఘువర్మకు మద్దతుగా ఉన్నాయని ఆయన మీడియాకు తెలిపారు. ఆయనను గెలుపించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటనకు విరుద్ధంగా.. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మరో అభ్యర్థికి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పీఆర్‌టీయూకు చెందిన గాదె శ్రీనివాసులనాయుడుకు బీజేపీ మద్దతు ప్రకటించింది. మాధవ్ ఒక అడుగు ముందుకేసి.. ఉపాధ్యాయ సంఘాల నేతలతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తమ మద్దతు గాదె శ్రీనివాసులనాయుడికే ఉంటుందని తేల్చి చెప్పారు. ఆయన విజయానికి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు.పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీల మద్దతు ఉందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటించడాన్ని మాధవ్ ఖండించారు. దీనిపై కూటమి ప్రభుత్వం

ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో కూటమిలో ఎమ్మెల్సీ ఎన్నికలు చిచ్చు పెట్టాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టీడీపీ, బీజేపీ తలోదారి ఎంచుకోవడంతో ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో జనసేన ఉందని రాజకీయ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష వైసీపీ ఎవరికి మద్దతు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ పార్టీ ప్రత్యక్షంగాని, పరోక్షంగా ఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించలేదు. వైసీపీ ఎవరికీ ప్రత్యక్షంగా ప్రకటించకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పరోక్షంగా ఎవరికో ఒకరికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నాయి. దీంతో వైసీపీ, జనసేన మద్దతుపై త్వరలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పీడీఎఫ్ అభ్యర్థిగా కె.విజయగౌరి పోటీ చేస్తున్నారు. ఆమెకు ఉపాధ్యాయ, లెక్చరర్ సంఘాల నుంచి మద్దతు ఉంది. గత ఎన్నికల్లో పీడీఎఫ్ మద్దతుతో పాకలపాటి రఘువర్మ పోటీ చేసి గెలుపొందారు. ఈసారి పీడీఎఫ్ కె.విజయగౌరిని బరిలోకి దింపింది. ప్రధానంగా కె.విజయగౌరి, పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసుల నాయుడు మధ్యే పోటీ నెలకొంది.ఫిబ్రవరి 10తో నామినేషన్ల దాఖలకు గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. ఫిబ్రవరి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గుడువు ఉంది. ఫిబ్రవరి 27 (గురువారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో అభ్యర్థులు భవితవ్యం తేలనుంది.

# కిరణ్ రాయల్ కు జనసేన షాక్

తిరుపతి, ఫిబ్రవరి 10, తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ పై గత కొన్ని రోజులుగా పలు ఆరోపణలు వచ్చాయి. కిరణ్ రాయల్ పై వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో జనసేన అధిష్టానం స్పందించింది. ఈ ఆరోపణలపై క్షుణ్ణమైన విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు కిరణ్ రాయల్ ను పార్టీ కార్యక్రమాల నుంచి దూరం ఉండాలని జనసేన పార్టీ ఆదేశించింది. కొన్ని రోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో చోటు చేసుకున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కాన్ ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అందువల్ల పార్టీ ఆదేశాలు వెలువడే వరకు జనసేన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలని, సమాజానికి ప్రయోజనంలేని వ్యక్తిగతమైన విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలు, నాయకులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.గతంలో వైసీపీ నేత రోజా ఫిర్యాదుతో కేసులు పెట్టి తనను అరెస్టు చేసి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు. ఆ ఫోన్లలో ఉన్న సమాచారాన్ని చోరీ చేశారని, ఆ డేటాతో ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి భయపడేది లేదని కిరణ్ రాయల్ అన్నారు.తిరుపతిలో జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఇంటి వద్ద వైసీపీ మహిళా విభాగం ఆందోళన చేసింది. కిరణ్ రాయల్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ల జీవితాలతో పరాచకాలు ఆడుతున్న కిరణ్ రాయల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్‌పై వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ వైరల్ అవుతుంది. తనను బెదిరించి, మోసం చేసి రూ.కోటికి పైగా నగదు, బంగారం కిరణ్ రాయల్ కాజేశాడని, అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటానని మహిళ వీడియో విడుదల చేసింది. అనంతరం ఆ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో విడుదల అయింది. అలాగే ఆ మహిళకు కిరణ్ రాయల్ ఫోన్ చేసి బెదిరించిన ఆడియో క్లిప్ కూడా బయటకు వచ్చింది. దీంతో ఈ రెండు వీడియోలు, ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే తనపై వైసీపీ దుష్ప్రాచారం చేస్తోందని కిరణ్ రాయల్ ఖండించారు.కిరణ్ రాయల్‌ను నమ్మి మోసం పోయానని తిరుపతికి బైరాగపట్టడుగుకు చెందిన ఓ మహిళ వీడియోలో పేర్కొంది. అప్పులు చేసి పలుసార్లు రూ.1.20 కోట్ల వరకు కిరణ్ రాయల్‌కు అప్పు ఇచ్చానని తెలిపింది. అలాగే 25 సవర్ల బంగారం కూడా ఇచ్చానని పేర్కొంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చినదానికి రెండింతలు ఇస్తానని చెప్పాడని పేర్కొంది. తన పిల్లలను చంపుతానని బెదిరించి, కేవలం రూ.30 లక్షలకు చెక్కులు బాండ్లు రాయించారని మహిళ తెలిపింది. తన వద్ద ఉన్న వీడియో రికార్డు తీసుకున్నాడని, అయితే తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. అప్పులు ఎక్కువైపోయాయని, పిల్లలకు సమాధానం చెప్పలేకపోతున్నానని, ఇక బతకలేనని తెలిపింది.కిరణ్ రాయల్ వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, తాను చనిపోయిన తరువాత అయినా ఆ డబ్బులు తన పిల్లలకు చెందాలని కోరింది. అయితే కిరణ్ రాయల్‌ను తనకు రావల్సిన డబ్బులు అడిగితే, ఆయన తనపై బెదిరింపులకు దిగాడని తెలిపింది. అందుకే వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. ఈ వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లోకి వచ్చింది. మహిళా ఆత్మహత్యాయత్నం చేసుకుని వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.వీడియో బయటకు రాగానే కిరణ్ రాయల్ బాధిత మహిళకు ఫోన్ చేసి బెదిరించారని ఆరోపణలు వస్తున్నాయి. ఆమెను నానా బూతులు తిడుతూ నిన్ను ఏం చేస్తానో అని బెదిరించారని ఓ ఆడియో వైరల్ అవుతోంది. మర్డర్ చేసి జైలుకు పోయి 40 రోజుల్లో బెయిల్ తీసుకుని బయటకు వస్తానని బెదిరించారని మహిళ ఆరోపించారు. ఈ బెదిరింపులకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను మహిళ విడుదల చేసింది. ఇప్పుడు ఈ ఆడియో క్లిప్ కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.ఈ వివాదంపై స్పందించిన జనసేన నేత కిరణ్ రాయల్ తనపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. క్రిమినల్ లేడీతో నిరాధార ఆరోపణలు చేయించారని, తనకు ఆ మహిళ రూ.1.20 కోట్లు ఇచ్చినట్లు ఆధారాలులేవని అన్నారు. వైసీపీ ఆడుతున్న చిల్లర రాజకీయం ఇదని, భూమన అభినయరెడ్డి ఇలా చేయిస్తున్నారని విమర్శించారుఇది ఇలా ఉండగా తాజాగా బాధిత మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో బయటపడింది. దీంతో ఈ అంశంపై చర్చోప చర్చలు జరుగుతున్నాయి. మహిళా సంఘాలు ఎంట్రీ ఇచ్చాయి. ఆయన ఇంటి ముందు ఆందోళనకు దిగాయి. ఐద్వా తిరుపతి జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి మాట్లాడుతూ బాధిత మహిళలకు న్యాయం చేయాలని, పవన్ కల్యాణ్ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# పల్నాడులో పొలిటికల్ హీట్

గుంటూరు, ఫిబ్రవరి 10, పల్నాడు జిల్లాలో రాజకీయం హీటెక్కింది. చిలకలూరిపేటలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రోద్బలంతో తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఫైర్ అయ్యారు. తాను మరో 30 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని ప్రత్తిపాటి ఎక్కడ దాక్కున్నా బయటకు లాక్కొస్తానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.మాజీమంత్రి విడదల రజినిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేశారు పోలీసులు. విడదల రజినికి పీఏలుగా పనిచేసిన జయ ఫణీంద్ర, రామకృష్ణ, చిలకలూరిపేట అర్బన్ సీఐ వి.సూర్యనారాయణపై కూడా కేసు నమోదు చేశారు. చిలకలూరిపేటకు చెందిన టీడీపీ దళిత నాయకుడు పిల్లి కోటి 2019లో విడదల రజినిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రజిని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోస్టులు పెట్టారు. అందుకుగాను పిల్లి కోటిని 5 రోజులు పాటు చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పిల్లి కోటి ఫిర్యాదుతో పోలీసులకు తాజాగా కేసు నమోదు చేశారు.తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. చిలకలూరిపేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రత్తిపాటి పుల్లారావు ఒక అందమైన కట్టు కథ తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని ఆరోపించారు. 80 ఏళ్ల పైబడిన తన మామగారిపై, ఎక్కడో విదేశాల్లో ఉంటున్న తన మరిదిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. అక్రమ కేసులు పెట్టించి తన కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు.”పుల్లారావు గుర్తుపెట్టుకో, నీకు కూడా కుటుంబం ఉంది. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది. నేను ఇంకా 30-40 ఏళ్ల వరకు రాజకీయాల్లో ఉంటా. నువ్వు ఎక్కడికి పారిపోయినా, నువ్వెక్కడ దాక్కున్నా కచ్చితంగా నిన్ను లాక్కురావడం ఖాయం. ఆ రోజు వడ్డీతో సహా చెల్లిస్తాను. నా కుటుంబం జోలికి వచ్చినా, మా కార్యకర్తలు, నాయకులు జోలికి వచ్చినా సహించలేదు. 2019లో జరిగిన ఘటనకు అందమైన కట్టు కథ అల్లి నాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించారు. హైకోర్టు నమోదు చేయమన్నదని చెబుతూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు"- విడదల రజిని

పాలనలో అభివృద్ధిపై దృష్టి పెడితే, ఎన్డీయే ప్రభుత్వంలో పుల్లారావు అరాచకంపై దృష్టి పెట్టారని మాజీ మంత్రి రజిని విమర్శించారు. అధికారంలో ఉన్నామని ఎగిరెగిరి పడుతున్న టీడీపీ నాయకులు, అధికారులు గుర్తుపెట్టుకోండని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను జైలుకు పంపిస్తే కచ్చితంగా దానికి అదే స్థాయిలో రియాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చిలకలూరిపేటలో పేకాట, అక్రమ మైనింగ్, సెటిల్మెంట్లు, అన్యాయాలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విడదల రజిని ఆరోపించారు.మాజీ మంత్రి విడదల రజిని వ్యాఖ్యలపై మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. విడదల రజిని చిలకలూరిపేటలో అరాచకాలు చేసి ఎన్నికల్లో గుంటూరుకు పారిపోయారన్నారు. ఇప్పుడు మళ్లీ దిక్కుతోచని స్థితిలో చిలకలూరిపేటకి వచ్చారని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలో తన అనుచరులతో లెక్కలేనన్ని అవినీతి పనులు చేయించి గుంటూరు పారిపోయిన విషయం తెలిసిందే అన్నారు. గత ఎన్నికల్లో నమ్మి ఓటేసిన చిలకలూరిపేట వాసులను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఈ 7 నెలలు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్ని?ంచారు. విడదల రజిని అరాచకాలు మొత్తం బయటకు తీసి, తిన్నదంతా కక్కిస్తామని పుల్లారావు అన్నారు.''చిలకలూరిపేటకు, బీసీలకు రజిని తీరని అన్యాయం చేశారు. ఐదేళ్లకే దిక్కులేని రజినికి 30 ఏళ్ల రాజకీయం సాధ్యమేనా. అన్నేసి ఏళ్లు రజిని అసలు రాజకీయాల్లో ఉంటారా? ఓట్లేసిన చిలకలూరి ప్రజలను మోసం చేశావు. నమ్ముకుని పనిచేసిన నాయకుల్ని నట్టేట ముంచావు. 2019 ఎన్నికల్లో నాన్న, బాబాయ్ అని పిలిచి మోసం చేసి గుంటూరు పారిపోయావు. మళ్లీ ఇప్పుడు ఒక బీసీ, ఒక మహిళను అంటూ మాట్లాడుతున్నావు. నువ్వు అసలు మహిళవేనా?" అంటూ ప్రత్తిపాటి పుల్లారావు ఘాటు వ్యాఖ్యలుచేశారు.

# జగనన్న కాలనీలపై మళ్లీ సర్వే

నెల్లూరు, ఫిబ్రవరి 10 ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వైసిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పున: సమీక్షిస్తోంది. అందులో భాగంగా సంక్షేమ పథకాల్లో అనర్హులను ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పింఛన్లలో అనర్హులను తొలగిస్తూ వస్తోంది. ప్రతి నెల అందించే పింఛన్ లబ్ధిదారులు తగ్గుముఖం పడుతూ వస్తున్నారు. ఇప్పుడు వైసిపి హయాంలో ఇంటి పట్టాల్లో బినామీలను బయటకు తీసే పనిలో పడింది. అటువంటి వారి ఇళ్ల పట్టాలను రద్దు చేసేందుకు నిర్ణయించింది. దీంతో లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ముఖ్యంగా అనర్హులు భయపడుతున్నారు.గత వైసిపి ((ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు అందించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల పేరిట లబ్ధిదారులకు సెంటున్నర స్థలం అందించారు. అయితే చాలా చోట్ల నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో పట్టాలు అందించినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. అప్పట్లో ఊరికి దూరంగా, స్మశాన వాటికల వద్ద వైసీపీకి చెందిన వారి భూములను కొనుగోలు చేసి ఇళ్లపట్టాలుగా అందించినట్లు విమర్శలు వచ్చాయి. ఇందులో పెద్ద మొత్తంలో వైసీపీ నేతలకు లబ్ధి చేకూరినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థానిక వైసీపీ నేతలు బినామీలుగా మారి పట్టాలు అందుకున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నడిచింది. అయితే ఇటువంటి చోట్ల చాలామంది లబ్ధిదారులు ఇళ్లు కట్టలేదు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలుగా పరిగణించి చాలామంది ముందుకు రాలేదు. దీంతో ఈ కాలనీ లేఅవుట్లు వృధాగా ఉన్నాయి.జగనన్న కాలనీ లేఅవుట్లను( ఇటీవల ప్రభుత్వం పేరు మార్చింది. ఈ నేపథ్యంలో అనర్హులకు సంబంధించి ఇళ్ల పట్టాలను రద్దు చేసింది. దీనిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. అప్పట్లో చాలామంది అనర్హుల సైతం పట్టాలు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. గ్రామీణ ప్రాంతాల కంటే నగరాలు, పట్టణాల చెంతన భూముల ధరలు ఎక్కువగా ఉన్న చోట్ల అనర్హులు పట్టాలు పొందినట్లు ప్రభుత్వం గుర్తించింది. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఫుల్ ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. వాస్తవం అని తేలడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనర్హులను తేల్చే పనిలో పడింది. అందుకే అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అయితే లబ్ధిదారులకు సంబంధించిన సర్వే ప్రారంభం కానుంది. లబ్ధిదారులకు కారు ఉందా? కుటుంబంలో ఎక్కువమంది పట్టాలు పొందారా? అనే కోణంలో అధికారులు వివరాలు సేకరించనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు 22.80 లక్షల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా.. సుమారు 7 లక్షల మంది అనర్హులు ఉన్నట్లు సమాచారం. అధికారుల విచారణ ప్రక్రియ పూర్తయితే కానీ పట్టాల పంపిణీలో అనర్హులకు చోటు దక్కిందా? లేదా? అన్నది తేలే అవకాశం లేదు. మొత్తం మీద వైసిపి హయాంలో కీలకమైన ఇళ్లపట్టాల పథకంపై కూటమి ప్రభుత్వం ఫుల్ ఫోకస్ చేయడం విశేషం.

# వైసీపీ... ఫ్రమ్... బెంగళూరు..

కడప, ఫిబ్రవరి 10,రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఈ సామెతను నేతలు పదేపదే గుర్తు చేస్తున్నారు. మారిన రాజకీయాలకు ఈ సామెత అతికినట్టు సరిపోతోంది. ఏపీలో మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ పనైపోయిందని భావించారు. నేతలు సైతం వలసపోవడంతో ఆ పార్టీ మనుగడ కష్టమనన్న వాదన ఆ పార్టీల నేతల్లో బలంగా వినిపిస్తోందివెళ్లిపోతున్న నేతలకు విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ లేదని మూడురోజుల కిందట మీడియా ముఖంగా చెప్పేశారు జగన్. ఆ తర్వాత కొందరు నేతలు రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ లొల్లి కొనసాగుతుండగానే వైసీపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినట్టు ఆ పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.బెంగుళూరు వేదికగా ఏపీలో కొందరు హార్డ్‌కోర్ కాంగ్రెస్ నేతలతో చర్చలు జరుపు తున్నారట జగన్. ఏపీ విభజన తర్వాత కొందరు కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. మరొకొందరు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలను గమనిస్తున్న జగన్, వైఎస్ఆర్‌ను ఆరాధించే నేతలపై వల వేసినట్టు సమాచారం. వారితో ఆయన జరుపుతున్న మంతనాలు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది.కాంగ్రెస్ నుంచి వచ్చే నేతలంతా టీడీపీతోపాటు బీజేపీకి బద్ద శత్రువులు కూడా. వారిలో ఒకరు సాకే శైలజానాథ్. ఇటీవల వైసీపీ కండువాను కప్పుకున్నారు. తాజాగా మాజీ ఎంపీ, మాటల మాంత్రికుడు ఉండవల్లి అరుణ్ కుమార్ ఫ్యాన్ వైపు అడుగులు చూస్తున్నట్లు తెలుస్తోంది. బెంగుళూరు కేంద్రంగా ఆయనతో జగన్ జరిపిన చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఉగాదిలోపు ఆయన వైసీపీలో జాయిన్ కావడం ఖాయమని అంటున్నారు.జగన్ తన ఆలోచనతో వన్ షార్ట్ టూ బర్డ్స్ ఫార్ములాను అమలు చేసినట్టు కనిపిస్తోంది. ఓ వైపు ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలను దెబ్బకొట్టడం. మరోవైపు టీడీపీ బద్ధ వ్యతిరేకులను కూడదీయడంలో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని జగన్ భావించారు.నేతలు వలస పోవడంతో ఆలోచన పడ్డారు జగన్. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ హార్డ్ కోర్ నేతలు వచ్చారు. ఈ క్రమంలో ఉగాది నుంచి జిల్లాల బాట పట్టాలన్నది జగన్ ఆలోచనగా వైసీపీ నేతల మాట. ఉండవల్లి వస్తే పార్టీ వాయిస్ ప్రజల్లోకి బలంగా వెళ్తుందని భావిస్తోంది ఆ పార్టీ. గతంలో మాదిరిగా ఉండవల్లి బ్యాలెన్స్‌గా మాట్లాడుతారా? అన్నదే అసలు పాయింట్.

# ప్రతి గ్రామంలోనూ...తండేల్ కథే

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10 శ్రీకాకుళం జిల్లా పేరు మార్మోగిపోతోంది. నాగచైతన్య హీరోగా నటించిన తండేల్ చిత్రం విడుదలైంది. సాయి పల్లవి హీరోయిన్ గా.. చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా హిట్ టాక్ అందుకుంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల సమస్యలను ఇతివృత్తంగా చేసుకుని రూపొందించిన ఈ సినిమా ఆలోచింపజేసింది. ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల వెతలను తెలియజెప్పింది. 2018లో పాక్ బందీలుగా మారిన శ్రీకాకుళం మత్స్యకారుల జీవిత గాధను సినిమాగా తెరకెక్కించారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారులు స్థానికంగా ఉపాధి దొరకక.. వేట గిట్టుబాటు కాక సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వైనాన్ని చాటి చెప్పింది ఈ చిత్రం.193 కిలోమీటర్ల తీర ప్రాంతం సిక్కోలు సొంతం. ఏపీవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండగా.. అందులో ఎక్కువ భాగం శ్రీకాకుళం జిల్లాలోనే ఉంది. రణస్థలం మండలం ధోని పేట నుంచి ఇచ్ఛాపురం మండలం డుంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. దాదాపు 11 మండలాల్లో తీర ప్రాంతం ఉండగా.. తీరంలో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 2 లక్షల మంది మత్స్యకార జనాభా ఉన్నారు. కానీ స్థానికంగా వేట సాగించలేని మత్స్యకారులు వలస బాట పడుతున్నారు. కేవలం 50 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే స్థానికంగా వేట సాగిస్తున్నారు. అది కూడా అతి కష్టం మీద.అయితే తీర ప్రాంతంలోఉన్న ప్రతి గ్రామంలో మత్స్యకార యువత ఉపాధి బాట పడుతుంటారు. గుజరాత్ లోని వీరావల్ ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు.

# టీలో యాలకులు కలిపి తీసుకుంటున్నారా? ఒక్కసారి ఇవి తెలుసుకోండి!



యాలకులను ఆహారంలో జోడించడం వల్ల రుచినే కాదు సువాసనను అందిస్తుంది. భారతీయ వంటకాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ. ఈ మసాల దినుసును బిర్యానీ, కూరలు, టీ, పానీయాల వరకు అన్నింటిలో ఉపయోగిస్తారు. ముఖ్యంగాటీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు సువాసన, రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: యాలకులు జీర్ణ వ్యవస్థకు చాలా మంచివి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడానికి సహాయపడతాయి, దీని వలన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ , మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి యాలకులు సహాయపడతాయి. 'తల్లికి వందనం'లో కోత, అర్హులు వీరే– నిబంధనలు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: యాలకులు గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి రక్తపోటును తగ్గించడానికి , కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. యాలకులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గిస్తుంది: యాలకుల సువాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. యాలకులు మెదడును శాంతపరచడానికి , మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా సహాయపడతాయి.వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: యాలకులు నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి నోటి దుర్వాసనను నివారించడానికి , చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. యాలకులు దంతాల పురుగును నివారించడంలో కూడా సహాయపడతాయి. శ్వాసకోశ సమస్యలను నివారిస్తుంది: యాలకులు శ్వాసకోశ సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. ఇవి దగ్గు, జలుబు , ఉబ్బసం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యానికి మంచిది: యాలకులు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , చర్మంపై మొటిమలను నివారించడానికి సహాయపడతాయి. యాలకులు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. "డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!" జుట్టు ఆరోగ్యానికి మంచిది: యాలకులు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. యాలకులు జుట్టును బలపరుస్తాయి, జుట్టుకు మెరుపును ఇస్తాయి. టీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలన్నీ పొందవచ్చు. యాలకులు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వీటిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. స్ట్రోక్ తోనూ కంటి చూపు మందగింపు అందుకే ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యులు సూచిస్తారు. ఎవరికైనా స్ట్రోక్ వస్తే కూడా చూపు మసకబారుతుంది స్ట్రోక్ కంటికి రక్తాన్ని సరఫరా చేసే నరాలను దెబ్బతీస్తుంది దీనివల్ల చూపు మసకబారుతుంది ఈ సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది.

# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!



జొన్న సంగటి అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఆహారంగా ఉపయోగించే ఒక సంప్రదాయ వంటకం. పూర్వం కాలం నుంచి మన పెద్దలు దీనినే ఎక్కువగా తినేవారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉండేవారు. జొన్న సంగటిని జొన్న పిండితో తయారు చేస్తారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ జొన్న సంగటి తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. పోషక విలువలు జొన్న సంగటిలో అనేక పోషక పదార్థాలు ఉంటాయి, అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. జొన్నలలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. వైసీపీలోకి రోజా ప్రత్యర్థి – మారుతున్న లెక్కలు..!! జీర్ణక్రియకు మంచిది జొన్న సంగటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది . మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది పేగుల కదలికను సులభతరం చేస్తుంది . జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది జొన్న సంగటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణకు చాలా సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది, దీని వలన ఆహారం ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది జొన్న సంగటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. జొన్నలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీని వలన చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగదు. "వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " గుండె ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎముకలను బలపరుస్తుంది జొన్న సంగటిలో కాల్షియం , ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఇది ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది జొన్న సంగటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది'కళ్ళ మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మ ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. జుట్టు ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఐరన్ , జింక్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. అంతే కాకుండా జొన్న సంగటి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కండరాలను బలపరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జొన్న సంగటిని ప్రతిరోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ఒక సంపూర్ణ ఆహారం, ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి చాలా ముఖ్యమైనది.

# పాలు నల్లగా ఇచ్చే జంతువు ఏదో తెలుసా..?

క్షీరదాల ద్వారా ఉత్పత్తి చేయబడే ఒక పోషకమైన ద్రవమే పాలు. ఇది నీరు, చక్కెర, కొవ్వు, ప్రోటీన్ మరియు ఖనిజాలతో సహా అనేక రకాల పోషకాలను కలిగి ఉంటుంది. పాలు సాధారణంగా తెలుపు రంగులో ఉంటాయి, అయినప్పటికీ ఇది ఉత్పత్తి చేసే జంతువు యొక్క జాతిని మరియు ఆహారాన్ని బట్టి మారవచ్చు.అయితే పాలు నల్లగా ఇచ్చే జంతువు ఒకటి ఉందని చాలామందికి తెలియదు. పాలు నల్లగా ఇచ్చే జంతువు ఖడ్గమృగం.దాని పాలు నల్లుపు రంగులో ఉంటాయి. ఖడ్గమృగం పాలు నల్లగా ఉండటానికి గల ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మొత్తంలో ఐరన్. ఖడ్గమృగాల ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల, వారి పాలలో కూడా ఐరన్ శాతం పెరుగుతుంది. ఈ ఐరన్ పాలలోని ప్రోటీన్లతో కలిసి నల్లటి రంగును ఇస్తుంది.ఖడ్గమృగం పాలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. డామినేట్ చేసిన ఏకైక హీరో ఆవు పాలు, గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల అవి తెలుపు రంగులో ఉంటాయి.ఖడ్గమృగం పాలు నీలం రంగులో కూడా ఉంటాయి. ఇది కాంతిని పరావర్తనం చేసే విధానంపై ఆధారపడి ఉంటుంది.ఖడ్గమృగం పాలు మానవులకు అంతగా ఉపయోగపడవు. ఎందుకంటే వాటిలో పోషకాలు తక్కువగా ఉంటాయి.ఖడ్గమృగం పాలు చాలా అరుదుగా లభిస్తాయి. ఎందుకంటే ఖడ్గమృగాలు అంతరించిపోతున్న జంతువులు మరియు వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం.

# పొన్నగంటి కూర తింటున్నారా..? అయితే జరిగేది ఇదే..!


పొన్నగంటి కూర అనేది అమరాంథేసి కుటుంబానికి చెందిన ఒక ఆకుకూర. ఇది మంచి పోషక విలువలు గలిగిన ఆకుకూర. దీనిని పప్పులో వేయడం కన్నా వట్టిదే వేయించి తింటే చాలా రుచికరంగా వుంటుంది. ఇది అతి సులభంగా, అతి తొందరగా అభివృద్ధి చెందే ఆకు కూర.పొన్నగంటి కూర ఆకులు ఏడాది పొడవునా లభిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ ఆకు కూరను తరచూ తింటే మంచిది. ఇందులో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పొన్నగంటి కూరలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు పొన్నగంటి కూరలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.పొన్నగంటి ఆకుల్లోని నూనె పదార్థాలు అధిక రక్తపోటును తగ్గించి, గుండె సమస్యలను అదుపులో ఉంచుతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ చేరకుండా కూడా కాపాడుతుంది. పొన్నగంటి కూర జీర్ణక్రియను



మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పొన్నగంటి కూరలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది.47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.పొన్నగంటి కూర చర్మానికి కూడా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు చర్మ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి మరియు రక్తహీనతను నివారించడానికి సహాయపడతాయి.పొన్నగంటి కూరను సూప్, కూర, పప్పు వంటి వివిధ రూపాల్లో తీసుకోవచ్చు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది మరియు ప్రతి ఒక్కరూ దీనిని తమ ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేయబడింది. పొన్నగంటి కూరను ఎలా వండాలో ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి పొన్నగంటి కూరను శుభ్రంగా కడిగి చిన్నగా తరుగుకోవాలి. నూనెలో ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి.తరువాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి వేయించాలి.పొన్నగంటి కూర వేసి కాసేపు వేయించాలి.రుచికి తగినంత ఉప్పు, కారం వేసుకోవాలి. కొద్దిగా నీరు పోసి మూత పెట్టి ఉడికించాలి.కూర ఉడికిన తరువాత కొత్తిమీర వేసి దించుకోవాలి.పొన్నగంటి కూరను వారానికి ఒకసారైనా తీసుకోవడం మంచిది.

# కీళ్ల నొప్పులకు దివ్యౌషధం.. రోజూ ఒక స్పూన్ ఈ గింజలు తింటే ఇక జన్మలో రావు!

జనపనారతో సంచులు కుడతారు. ఈ నారతో తాళ్లు , అల్లికలు అల్లుతారని తెలుసు . కానీ జనప విత్తనాలు తినొచ్చని మనలో చాలామందికి తెలీదు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి నిపుణులు చెబుతున్నారు. జనప విత్తనాలు, శాస్త్రీయ నామం కార్కోరస్ ఒలిటోరియస్. పోషకాలతో నిండి ఉన్నాయి . వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను చూద్దాం.. పోషకాలతో సమృద్ధి: జనప విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు ఖనిజాలు (కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ – రూట్ ఖరారు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జనప విత్తనాలలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. జీర్ణక్రియకు తోడ్పాటు: జనప విత్తనాలలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జనప విత్తనాలలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట 'కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" ఎముకలను బలపరుస్తుంది: జనప విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం , ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి , బోలు ఎముకల వ్యాధిని నివారిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి బయటపడొచ్చు. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఉపసమనం పొందవచ్చు. చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది: జనప విత్తనాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి . వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: జనప విత్తనాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జనీబీ "ఏపీ ఇంటర్ ప్రాక్టికల్స్ హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారా..?" రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది:




# హీరోయిన్ లిప్స్ సర్జరీ.. నిజం ఎంత?



బాలీవుడ్, టాలీవుడ్ హీరోయిన్స్‌లో ఎంతో మంది అందం కోసం చిన్న చిన్న సర్జరీ చేయించుకున్నారు. హీరోయిన్స్ మాత్రమే కాకుండా హీరోల్లోనూ కొందరు సర్జరీలు చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు పెద్ద పెద్ద సర్జరీలు సైతం చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు సర్జరీలు వికటించడంతో సినిమాలకు దూరం అయిన వారు ఉన్నారు. ఇప్పుడు ఈ సర్జరీల విషయం ఏందుకు వచ్చిందంటే స్టార్ హీరోయిన్ త్రిష లిప్స్ సర్జరీకి సిద్ధం అయ్యిందనే వార్త తమిళ్ మీడియాలో ప్రముఖంగా వినిపిస్తోంది. కెరీర్ ఆరంభం నుంచి త్రిష లిప్స్ విషయంలో కొందరు ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. చాలా సార్లు ఆమె లిప్స్ గురించి దారుణమైన బూతులు తిట్టిన వారు ఉన్నారు. అనిల్ రావిపూడి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు 20 ఏళ్ల తర్వాత త్రిష ఇప్పుడు లిప్స్ సర్జరీకి వెళ్లడంపై ఆలోచన చేస్తుందట. ఇప్పటికీ చాలా బిజీగా సినిమాలు చేస్తున్న త్రిష ఉన్నట్టుండి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కారణం ఏమై ఉంటుందా అంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఇన్నాళ్లు అయినా లిప్స్ గురించి విమర్శలు ఆగడం లేదు, అందుకే త్రిష ఈ నిర్ణయాన్ని తీసుకుందని, కేవలం 20 నుంచి 30 రోజుల్లో సర్జరీ జరగడంతో పాటు, నార్మల్‌గా షూటింగ్‌కు హాజరు అయ్యే విధంగా త్రిష చిన్న సర్జరీకి సిద్ధం అవుతోందని తమిళ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆమె నుంచి కానీ, ఆమె సన్నిహితుల నుంచి కానీ ఈ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ త్రిష ఇప్పుడు ఉన్నట్టు ఉంటేనే బాగుంటుందని, ఆమె అందం పెంచుకోవడం కోసం లిప్స్ షేప్ కోసం సర్జరీకి వెళ్తే అభిమానులకు ఆమె నిరాశ కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో త్రిష సర్జరీ చేయించుకోవడం ద్వారా లేని పోని అనారోగ్య సమస్యలు సైతం వస్తాయేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. త్రిష సర్జరీ గురించి వస్తున్న వార్తలు పుకార్లే కావాలని, నిజం కాకూడదని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్ త్రిష ప్రస్తుతం టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర సినిమాలో నటిస్తోంది. ఈ సమ్మర్‌లోనే చిరంజీవితో కలిసి త్రిష విశ్వంభర సినిమాతో రానుంది. మరో వైపు తమిళ్‌లోనూ సూపర్ స్టార్ సినిమాలో నటిస్తోంది. త్వరలోనే అక్కడ కూడా ఈ అమ్మడి సినిమా విడుదల కాబోతుంది. దాదాపు మూడు నాలుగు సినిమాలతో ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న త్రిష వచ్చే ఏడాదిలో మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. లిప్ సర్జరీ తర్వాత త్రిష ఎలా ఉంటుందా అని కొందరు ఇప్పటి నుంచే సోషల్ మీడియా ద్వారా ఊహా చిత్రాలు పంచుకుంటున్నారు. కానీ ఇప్పటివరకు త్రిష టీం నుంచి ఈ విషయమై క్లారిటీ రాలేదు.



# హీరోయిన్‌కి ప్రియుడు కావలెనట..!




పదేళ్ల క్రితం రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌కి చెందిన ఈ అమ్మడు టాలీవుడ్‌లో మొదట్లో వరుసగా సినిమాల్లో నటించింది. కపూర్ బ్యూటీ అనే ట్యాగ్‌తో టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోవడంతో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలిచే సీరత్ కపూర్ అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు హైదరాబాద్‌లో సందడి చేసింది. కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో వచ్చిన 'కృష్ణ అండ్ హీజ్ లీల' సినిమాను థియేట్రికల్ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. త్వరలో 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తో థియేటర్‌ల ద్వారా రాబోతున్న సినిమా ప్రమోషన్ కోసం సీరత్ కపూర్ మీడియా ముందుకు వచ్చింది. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా సీరత్ కపూర్ ఆ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను థియేటర్‌లో చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. అదే సమయంలో మీడియా వారు.. ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. అనిల్ రావిపూడి వాలంటైన్స్ డే ప్లాన్స్ ఏం లేవని, ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాను. మింగిల్ కావడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. వాలంటైన్స్ డే రోజు ఎవరైనా రోజా ఫ్లవర్ ఇస్తే తీసుకోవడానికి రెడీ అన్నట్లు చెప్పుకొచ్చింది. సింగిల్‌గా ఉన్న సీరత్ కపూర్ వచ్చే వాలంటైన్స్ డే వరకు అయినా మింగిల్ కావాలని కోరుకుంటున్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా చాలా మంది ఆమె అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ లో ఎక్కువ శాతం మంది సింగిల్‌గా ఉండరు. రహస్య ప్రేమాయణం సాగిస్తూ ఉంటారు. కానీ సీరత్ కపూర్ మాత్రం సింగిల్ అని క్లీయర్‌గా చెప్పేసింది. సినిమా ఇండస్ట్రీలో మొదట అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. నటిగా, మోడల్‌గా, డాన్సర్‌గా ఎన్నో రకాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న సీరత్ కపూర్ బాంద్రాలోని నేషనల్ కాలేజీలో ప్రీ యూనివర్శిటీ కోర్సును పూర్తి చేసింది. మాస్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేయాలని అనుకుంది. కానీ నటనలో బిజీ కావడంతో డిగ్రీని మధ్యలోనే వదిలేసింది. ఎప్పటికైనా తన డిగ్రీని పూర్తి చేయాలని కోరుకుంటున్నాను అంటూ గతంలో ఒక ఇంటర్వ్యూలో సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. 16 ఏళ్ల వయసులో బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఆష్లే లోబో, ది డాన్స్ వర్క్స్ వద్ద డాన్సర్‌గా జాయిన్ అయ్యింది. కపూర్ డాన్స్ అకాడమీలోనూ ట్రైనర్‌గా సీరత్ కపూర్ కొన్నాళ్లు చేసింది. రాక్ స్టార్ సినిమాకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేయడంతో సీతర్ కపూర్ దశ తిరిగింది.

# రైజ్..రూల్ తర్వాత 'పుష్ప–3' ర్యాంపేజ్!

'పుష్ప' ఫ్రాంచైజీతో అల్లు అర్జున్ –సుకుమార్ పాన్ ఇండియాలో ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. 'పుష్ప' ది రైజ్... 'పుష్ప ది రూల్' అటూ ఇద్దరు బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నికావు. రెండు భాగాలు కలిపి బాక్సాఫీస్ వద్ద 2200 కోట్లకు పైగా వసూళ్లను సాధించాయి. రెండవ భాగంతో ఏకంగా 'బాహుబలి' రికార్డులే చెరిగిపోయాయి. దీంతో 'పుష్ప3' కూడా ఉంటుందని ప్రకటించారు. రెండు భాగాల నుంచి కొన్ని లీడ్స్ కూడా ఇచ్చారు. అయితే మూడవ భాగం ఎప్పుడు ఉంటుంది? ఎప్పుడు పట్టాలెక్కుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అసలు ఉందా? లేదా? అన్నది కూడా ఇప్పుడే చెప్పలేం. ఈ విషయం ఇటీవల పుష్ప ఈవెంట్లో బన్నీ మాటల్ని బట్టి క్లారిటీ వచ్చేసింది. 'పుష్ప3' ప్రకటించాం. కానీ అది ఎప్పుడు ? ఆ భాగం కథ ఏంటి? అన్నది నాకు తెలియదు...ఎదురుగా ఉన్న సుకుమార్ కి తెలియదంటూ ఓపెన్ అయ్యాడు బన్నీ. దీన్ని బట్టి పార్ట్ 3 ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదు 'పుష్ప3' మొదలు పెట్టాలంటే? రెండు భాగాల్నిమించి బలమైన కథ కావాలి. అంది పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేసే కంటెంట్ అయి ఉండాలి. ఎర్ర చందనం స్మగ్లింగ్ బిజినెస్ అన్నది విదేశాల్లో ఎలా జరుగు తుందో చూపించాలి. కొత్తగా ఇండియా మార్కెట్ చుట్టూనో .తిరుపతి అడవుల చుట్టూనో చూపిస్తే సరిపోదు. పూర్తి కొత్త కథ, నేపథ్యం కావాలి. అప్పుడే ప్రేక్షకుడికి కొత్త ఫీల్ కలుగుతుంది. కానీ అది ఇప్పట్లో జరిగేది కాదు. ప్రస్తుతం ఎవరి ప్రాజెక్ట్ లతో వారు బిజీగా ఉన్నారు. బన్నీ హీరోగా త్రివిక్రమ్ తో ఓ పాన్ ఇండియా సినిమా తీస్తున్నా డు.అలాగే సుకుమార్..రామ్ చరణ్ తో తెరకెక్కించాల్సిన సినిమాల్లో పనుల్లో తలమునకలై ఉన్నారు. బన్నీ–సుకుమార్ ముందుగా ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ చేయాలి. అందుకు రెండేళ్లు అయినా సమయం పడుతుంది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించి ఆలోచించగలిగేది.



# అడవిలో అనుష్క పోరాటాలు అదిరిపోయేలా!



స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ వాస్తవ సంఘటనలు ఆధారంగా 'ఘాటీ' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఆంధ్రా–ఒడిశా బోర్డర్లో జరిగిన ఓయధార్థ సంఘటనాదారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో అనుష్క బాధితురాలి నుంచి నేరస్తురాలిగా మారిన శక్తివంతమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఈ కథలో గంజాయి అక్రమ రావణా నేపథ్యం కూడా హైలైట్ అవుతుందిట. ఆంధ్రా–ఒడిశా బోర్టర్ అటవీ ప్రాంతంలో చిత్రీకరించిన సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని సమాచారం. దీనిలో భాగంగా అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ , ఛేజింగ్ సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా నిలుస్తాయని అంటున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాల విషయంలో స్వీటీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నటించిందిట. రియల్ లొకేషన్స్ లో రియల్ స్టంట్స్ తో అదర గొడుతుందని సమాచారం. ఈ సన్నివేశాలకు సంబంధించి అనుష్క ప్రత్యేక ట్రైనింగ్ కూడా తీసుకుందిట. ఈ సన్నివేశాల చిత్రీకరణ కు క్రిష్ డూప్ ఫైటర్లను తీసుకుందామంటే? అనుష్క నో చెప్పిందిట. తానే స్వయంగా ఆయా సన్నివేశాల్లో నటిస్తానని చెప్పడంతో ఎలాంటి డూప్ లేకుండా వాటి చిత్రీకరణ పూర్తిచేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. మరికొన్నిసన్నివేశాలు మావోయిస్టుల అడ్డా ప్రాంతమైన దంతెవాడ అటవీ ప్రాంతంలోనూ కొన్నికీలకసన్నివేశాలు చిత్రీకరించారుట. దంతెవాడ అంటే నక్సలైట్ల ప్రాబల్యం గల ప్రాంతం. అలాంటి చోట షూటింగ్ అంటే ? చిన్న విషయం కాదు. కత్తి మీద సాములాంటి వ్యవహారమే. అయినా చిత్రీకరణ విషయంలో క్రిష్ – అనుష్క ఎక్కడా రాజీ పకుండా రిస్క్ లొకేషన్లలో సైతం షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న సినిమా నిర్మాణానంతర పనుల్లో ఉంది. అన్నిపనులు పూర్తి చేసి ఏప్రిల్ 18న చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# శ్రీశైలానికి మంత్రుల బృందం

కర్నూలు జిల్లా: మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించేందుకు సోమవారం రాష్ట్ర మంత్రుల బృందం పర్యటించనుంది.. ఆరుగురు మంత్రులు శ్రీశైలం వెళుతున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, అనిత, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు రానున్నారు. కాగా శ్రీశైల మహాక్షేత్రం ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. దేశ, విదేశీ యాత్రికులను ఆకట్టుకునేలా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాయి. ఇటీవల కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి విద్యావతి ఆధ్వర్యంలో శ్రీశైలంలో అంతర్జాతీయ స్థాయిలో సదుపాయాలు కల్పించే విషయమై ప్రాథమిక సమీక్ష జరిపారు. విడతల వారీగా ఆధునిక వసతులు కల్పించేందుకు కన్సల్టెన్సీల ద్వారా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. 23న చంద్రబాబు శ్రీశైలం పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23న శ్రీశైలం క్షేత్రానికి రానున్నారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. ఇదిలా ఉండగా ఎన్నడూ లేని విధంగా సీఎం నేరుగా హాజరై స్వామి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వస్తుండటం విశేషం. గతంలో ప్రభుత్వం తరుపున ఎవరైనా మంత్రులు వచ్చి పట్టువస్త్రాలు స్వామి వారికి సమర్పించేవారు. శ్రీశైలానికి సీఎం చంద్రబాబు వస్తున్నారన్న సమాచారంతో జిల్లా యంత్రాంగంతో పాటు ఆలయ అధికారులు కూడా తగిన ఏర్పాట్లుకు సిద్ధమయ్యారు. కాగా శ్రీశైలం బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి మార్చి 1 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు 23న స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు దేవస్థాన యంత్రాంగం కృషి చేస్తోంది. పాతాళగంగ వద్ద రక్షణ కంచెలు, మహిళలు బట్టలు మార్చుకునే గదులకు మరమ్మతులు చేస్తున్నారు. మరోవైపు శివ దీక్ష భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాలాన్ని సద్వినియోగం చేసుకొని.. చక్కని ప్రణాళి రూపొందుంచుకోవాలి

## జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ సదాశివుని తిరుమల చైతన్య

శ్రీకాకుళం ఫిబ్రవరి 10: కాలాన్ని సద్వినియోగం చేసుకొని. చక్కని ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన విలువైన సూచన ప్రతీ ఒక్కరూ పాటించి.. ఉత్తమ పౌరులుగా తయారు కావాలని శ్రీకాకుళం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ సదాశివుని తిరుమల చైతన్య అన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాటశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. స్వాతంత్ర అనంతరం ఎందరో మహానుభావులు దేశాన్ని పాలించినా అన్ని వర్గాల ప్రజలు ఆదరాభిమానాలు చూరగొన్న ఏకైక ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని చెప్పక తప్పదు అన్నారు.దేశ భవితకు బాటలు వేసే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులను ఉద్దేశించి ఇచ్చిన సందేశం.. ఎంతో స్ఫూర్తి నింపుతుంది అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లాలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న ఒక లక్షా యాభై వేల మంది విద్యార్థులు ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిలకించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు.దేశంలో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న.. తీసుకోబోతున్న చర్యలు ప్రధాన మంత్రి వివరించారు. ముఖ్యంగా పరీక్షల ముందు విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యం నింపడం. మరియు వారిలో వున్న భయాన్ని పోగొట్టేందుకు పరీక్షా పే చర్చ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 30 మండలాల్లో పరీక్షా పే చర్చ లైవ్ ప్రోగ్రాం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

# చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి.. ప్రభుత్వం ఏం చేస్తోందన్న కేటీఆర్




రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన కలకలం రేపుతోంది. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు చెందిన 20 మంది దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని..అందుకు రంగరాజన్ నిరాకరించడంతో తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని ఆయన తండ్రి సౌందర్ రాజన్ తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 7 తేదీన దాడి ఘటన జరిగినట్టు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే రెండు రోజుల తర్వాత విషయం బయటపడ్డం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఘటనపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. "ధర్మరక్షకులపై దాడులు చేస్తారు?రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు" అంటూ కామెంట్స్ చేశారు కేటీఆర్. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నా కూడా.. హోం మంత్రి? ముఖ్యమంత్రి? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనపై హిందూ ధర్మ పరిరక్షకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది వెంకట ఉజ్వల్ గారికి అభినందన సత్కారం




శ్రీకాకుళం (విజయ సారథి): శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్రం యూత్ కోఆర్డినేటర్ పనిచేస్తూ 2021లో జిల్లాకు విచ్చేసి నెహ్రూ యువ కేంద్రానికి ఒక మంచి గుర్తింపు తీసుకొచ్చిన కష్టానికి తగిన ప్రతిఫలా ప్రతిఫలాన్ని ప్రభుత్వం గుర్తించి డిప్యూటీ డైరెక్టర్ ఎన్ వై కె కి శ్రీ వెంకట్ ఉజ్వల్ గారి పదోన్నతి ఇచ్చిన సందర్భంగా, అరుణ్ కుమార్ అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు ఈరోజు నెహ్రూ యువ కేంద్రం వారి యొక్క కార్యాలయంలో అభినందించి సత్కరించారు. రాబోతున్న భవిష్యత్తు తరాల వారికి యువతకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఒక మంచి అంబాసిడర్ గా పనిచేస్తారని ,గ్రామస్థాయి యువతీ యువకులకు సద్భావములతో ,మంచి మార్గాలతో యువతను నడిపించడానికి మీలాంటి అధికారులు ఈనాటి సమాజానికి కావాలని, మీ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం యువజన క్రిడాలు సర్వీసు వారిని కి నిండు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా స్వచ్ఛంద సేవ సంస్థల సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ కూడా అందిస్తామని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో వాలంటీర్ గా పనిచేసినటువంటి కేసారం అప్పలరాజు ,పొన్నాడ రమేష్, ధనలక్ష్మి , గౌతం కార్యాలయ సిబ్బంది వారు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం వలన కలిగి అనర్థాల పై వినూత్న రీతిలో అవగాహన కల్పించిన జె ఆర్ పురం పోలీసులునిర్లక్ష్యం

## డ్రైవింగ్ తోనే ప్రమాదాలు జరుగుతాయి.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

### కమ్మ సిగాడం జాతర మహోత్సవములు విచ్చేసిన అశేష జనావాహనికి సంకల్పం పేరిట మత్తు పదార్థాల వినియోగం రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై విన్నూత్న రీతిలో అవగాహన కల్పించిన జేఆర్ పురం సర్కిల్ సీఐ ఎం అవతారం

శ్రీకాకుళం ఫిబ్రవరి 10. నిర్లక్ష్యం డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం తో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణించడం జరుగుతుందని జె ఆర్ పురం సీఐ ఎం అవతారం తెలిపారు. ఫిబ్రవరి 7 8 9 తేదీలలో జేఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కమ్మ సిగడాం గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా విచ్చేసిన సుమారు 50 వేల మంది జనావాహనికి ప్రతి రోజు సంకల్పం పేరిట మత్తు పదార్థాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఎల్.ఈ.డి ప్రదర్శన ద్వారా జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి గారు ఆదేశాల మేరకు విన్నూత్న రీతిలో ప్రజలకు జేఆర్ పురం సర్కిల్ సీఐ ఎం అవతారం కల్పించారు. ఈ మేరకు గురువారం ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించిన సంఘటన విషయాన్ని ప్రదర్శించి మత్తు పదార్థాలు వినియోగం, నిర్లక్ష్యం డ్రైవింగ్ వల్లన ఇలాంటి విషాదకరమైన సంఘటనలు జరుగుతాయి అని తెలియజేయడంతో వీక్షికులు చెల్లించి జేర్ పురం సీఐ వినూత్న రీతిలో కల్పించిన అవగాహన కార్యక్రమం ఎంతగానో ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా సమాజంలో ముఖ్యంగా యువతకు ఇలాంటి సృజనాత్మకమైన, సందేశాత్మకమైన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని విచ్చేసిన ప్రజలు ప్రతి ఒక్కరు హార్షాన్ని వ్యక్తం చేశారు.కావున యువత ఎవరు మత్తు పదార్థాలకు సేవించి వాహనాలు నడపరాదని సీఐ కోరారు.ప్రమాదాలు జరిగి మరణించడమే కాకుండా ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీరని లోటు చేసిన వారు అవుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదుని యువతను సీఐ ఎం అవతారం కోరారు. సంకల్పం , డ్రగ్స్ వద్దు బ్రో పేరిట మత్తుపదార్థుల వినియోగం వలన కలిగే అనర్థాలు, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాలు వాటి దుష్ప్రభావాలు గురించి తెలియజేసి ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలని సూచించారు. నిర్లక్ష్యం ద్వారా జరిగే ప్రమాదంలో మరణిస్తే కుటుంబాన్ని శోక సముద్రంలో మిగిల్చి తల్లిదండ్రులను అనాధలు చేసిన వారు అవుతారుని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్పం పేరట ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు .చెడు వ్యసనాలకు బానిసై యువత భగవంతుడిచ్చిన అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సిఐ కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అనేక అవగాహన కార్యక్రమంలో ద్వారా యువతను సన్మార్గం నడిపించి వారిలో చైతన్య తీసుకున్నందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని కావున పోలీసు వారు తెలియజేసిన సూచనలు జాగ్రత్తలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు

# నులిపురుగు నివారణ మాత్రలు తప్పక వేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఫుండ్కర్

శ్రీకాకుళం జిల్లా ఫిబ్రవరి 10:పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మెట్టురులోని జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో 4 లక్షల 47 వేల మంది పిల్లలు ఉన్నట్టు, పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వి. బాలమురళి కృష్ణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ మేరి కాథరిన్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వెంకట్, డి.పి.ఎం.ఓ. వాన సురేష్, పి.హెచ్.సి. వైద్యాధికారులు, ప్రోగ్రామ్ మేనేజర్ దోమ అప్పలనాయుడు, జిల్లా ఎవిడెన్స్ సెల్ అబ్జర్వర్ నాగేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు

సిద్దిపేట,ఫిబ్రవరి 11, గజ్వేల్ (మం) రిమ్మనగూడ గ్రామంలోని ఓ ప్రైవేటు హ్పటల్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు.ఎ.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో కేసీఆర్ సేద తీరుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చారని అన్నారు.ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు. బిఆర్ఎస్ లో కేటీఆర్, కవిత , హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది. బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్ , ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని అన్నారు.

# మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు

## - షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య

పెద్దపల్లి ఫిబ్రవరి 11,: మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు అండగా ఉంటూ సహకరిస్తాయని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలవాడలో గల రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబెర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923 700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు , లోన్ యాప్స్ పేరు తో మోసాలకు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయిలకు ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు సురేష్ , మౌనిక మరియు కరస్పండెంట్ సాయిద్ అహ్మద్, హెడ్ మాస్టర్ హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. వరుసగా 3 రోజుల సెలవులు!



హైదరాబాద్, ఫిబ్రవరి 11 ,సెలవుల కోసం పాఠశాల విద్యార్థులే కాదు.. కాలేజీ విద్యార్థులు కూడా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులకు పండగే. ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో సెలవులు వస్తున్నాయి.ఇక ఉద్యోగులు ఆదివారం కాకుండా వారంలో ఇంకో ప్రత్యేక సెలవేదైనా వచ్చిందో ఇక ఎంజాయ్ అనే చెప్పాలి. ఇలా ఒక్కరోజు సెలవు వస్తేనే విద్యార్థులు, ఉద్యోగులు సంబరపడిపోతుంటారు. అలాంటిది వరుసగా మూడు రోజులు సెలవు వస్తే ఎగిరిగంతేస్తారు విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులకు ఈ నెలలో వరుస సెలవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14,15, 16 మూడురోజులు సెలవులు వుండే అవకాశం కనిపిస్తోంది.

ఫిబ్రవరి 14 (శుక్రవారం) సెలవు :

ఇదిలా ఉంటే తెలంగాణలో ముస్లిం జనాభా ఎక్కువగానే ఉంది. దీంతో వారి పండగలకు ప్రభుత్వం సెలవు ఇస్తుంది. ఫిబ్రవరి 14న కూడా షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించింది. కొన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించకపోయినా.. దాదాపు చాలా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక ముఖ్యంగా హైదరాబాద్ లోని పాతబస్తీ ప్రాంతంలో స్కూళ్లు, కాలేజీలకు ఫిబ్రవరి 14న తప్పకుండా సెలవు ఉండనుంది. ఇక మిగతా శాఖలకు కూడా సెలవు ఉండే అవకాశం ఉంది.

వాలెంటైన్స్ డే

ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే దినోత్సవం. ఆరోజు ఆప్షనల్ హాలిడే ఉండటం కాలేజీ యువతకు కలిసిరానుంది.

ఫిబ్రవరి 15 (శనివారం) సెలవు :ఇక ఫిబ్రవరి 15న (శనివారం) బంజారాలు ఆరాధ్యదైవంగా కొలిచే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా తెలంగాణలో బంజారా ప్రజలు ఎక్కువగానే ఉన్నారు. గతంలో బంజారాలు కూడా ఈ రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కూడా డిమాండ్ చేశారు. గత సంవత్సరం ప్రభుత్వం సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రకటించింది. ఇప్పుడు కూడా అలాగే సెలవు ఇవ్వాలనే డిమాండ్ చేస్తున్నారు బంజారాలు.

ఫిబ్రవరి 16 (ఆదివారం) సెలవు:

ఇక 16న ఆదివారం. సాధారణంగా సెలవు ఉంటేంది. దీంతో విద్యార్థులకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట





### ప్రతి భక్తునికి పూర్తి సంతృప్తి దర్శనమయ్యేవిధంగా, తొక్కిసలాట లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోండి

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించండి


### దేవస్థానం అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రుల బృందం

శ్రీశైలం/నంద్యాల(విజయ సారథి):మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి విచ్చేసే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి తొక్కిసలాట లేకుండా శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హోం శాఖ మంత్రి వి. అనిత, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, ఎస్.పి. అధిరాజ్ సింగ్ రాణా గారు, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు గార్లతో కలిసి మహాశివరాత్రి ఏర్పాట్లపై విస్తృత సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లదర్శనమయ్యేలా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పించాలని దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ మేరకు ఏర్పాట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు.రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి భక్తునికి శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహం పొందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, హోల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. 11 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు పాలు, మంచినీరు, బిస్కెట్లు అల్పాహారం పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూలైన్లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26,27 నాలుగు రోజులలో క్యూలైన్లలో వచ్చిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయాలని దేవస్థానం అధికారులను మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఆరు డ్రోన్ కెమెరాలను పోలీసు అధికారులకు ఇచ్చేందుకు దేవదాయశాఖ సిద్ధంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పిని సూచించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుక అవసరమైన మోటార్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 40 కి.మీ మేర పాదయాత్రతో వచ్చే భక్తులకు స్థానిక చెంచు గూడెములలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మంచినీరు, బిస్కెట్లు తదితర వాటిని ఏర్పాటు చేసుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ చెక్‌పోస్టులను, దేవదాయశాఖ చెక్ పోస్టులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ,పోలీస్, దేవదాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంఎల్‌ఏ సూచనలు ఆహ్వానించదగినవని అన్నారు.

ఈ సమావేశానికి ముందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమిషనర్, రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర అజాద్‌లు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.




# శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుపతి(విజయ సారథి):ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఎల్వో శ్రీ వరప్రసాదరావు, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### తిరుపతి దామినేడు వద్ద కోర్టు భవనం కొరకు రెవెన్యూ అధికారులతో కలసి స్థలమును పరిశీలించిన గౌ.ఆం.ప్ర రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, చిత్తూరు ఉమ్మడి జిల్లా పోర్ట్ ఫోలియో అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు జడ్జి బి. కృష్ణ మోహన్

తిరుపతి(విజయ సారథి): సోమవారం మధ్యాహ్నం తిరుపతి దామినేడు వద్ద కోర్టు భవనం కొరకు గౌ.ఆం.ప్ర రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గారు మరియు చిత్తూరు ఉమ్మడి జిల్లా పోర్ట్ ఫోలియో అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు జడ్జి బి. కృష్ణ మోహన్ గార్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ వెంట రాగా స్థలమును పరిశీలించారు. అనంతరం తిరుపతి రైల్వే స్టేషన్ నందు గౌ. ఆం.ప్ర రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గారికి మరియు చిత్తూరు ఉమ్మడి జిల్లా పోర్ట్ ఫోలియో అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు జడ్జి బి. కృష్ణ మోహన్ గారికి తిరుపతి థర్డ్ ఎడిజే ఎం. గుర్నాథ్ గారు , ప్రోటోకాల్ జడ్జి కోటేశ్వర రావు గారు, కోర్టు సూపరింటెండెంట్ ధనుంజయ్ నాయుడు తదితరులు వీడ్కోలు పలికారు.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు

శ్రీశైలం శ్రీశైల దేవస్థాన కమాండ్ కంట్రోల్ రూం సమావేశభవనంలో ఈవో శ్రీనివాస రావు అధ్యక్షతన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో సమీక్షిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి గారు, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు, హోంమంత్రి శ్రీమతి వి. అనిత గారు, రోడ్లు భవనముల, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్దన్ రెడ్డి గారు. దేవాదాయశాఖ ఇన్చార్జి కమిషనర్ కె. రామచంద్రమోహన్ గారు, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారు, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారు ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్ గారు మరియు జిల్లా అధికారులు, తదితరులు

# 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణీయా




సుండిపెంట/శ్రీశైలం(విజయ సారథి):మనం ఆనందంగా ఉండాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సుండిపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్న మౌతాయని కావున చేతులను, గోర్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగులు మన కడుపులోనే ఉంటూ మనం తినే ఆహారాన్ని అవి తింటాయని తద్వారా మనకు ఆహారం ద్వారా అందవలసిన బలాన్ని అవి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మన శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల శరీరం లో జీర్ణ సమస్యలు రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని 1950 ప్రభుత్వ పాఠశాలలు, 147 జూనియర్ కళాశాలలో చదువుతున్న 4,29,000 మంది విద్యార్థులందరి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి రక్తహీనతను అధిగమించాలన్నారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ మాప్ అప్ రౌండ్ లో కచ్చితంగా నులిపురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హై స్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

### ముఖ్య అతిథుల ప్రశంసలు

నంద్యాల(విజయ సారథి): దేవ నగర్ నందు గల మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగినది దీనికి ముఖ్య అతిథులుగా కుమారి మంద జావళి ఆల్ఫాన్స్ ఐఏఎస్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బుల్లా రాజారావు అమరావతి, ధోని ఆల్ ఫ్రైడ్ తహసిల్దార్,డాక్టర్ డి క్రాంతి చైతన్య ఎంబిబిఎస్, ఎండి,కార్డియాలిస్ట్ , డాక్టర్ డి.సంజీవ్ ఎంబిబిఎస్, ఎమ్మెస్, బాయి కాటి ప్రహ్లాద రెడ్ క్యాప్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ మహేశ్వరమ్మ గారు గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలో తన వంతు బాధ్యతగా అక్షరం ఆసరా ఆదరణ అనే కార్యాచరణ లతో ముందుకు వెళుతున్నారు ఇలాంటి వాళ్లు సమాజానికి అవసరమని కుమారి మంద జావలి అల్ఫోన్సా గారు తెలిపారు. బుల్లా రాజారావు గారు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు అందరూ అక్షరం భోజనాలు పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్లడం హర్షనీయమని వీరికి తమ సహాయ సహకారాలు ఉంటాయని సభాపూర్వకంగా తెలిపారు. తహసిల్దార్ ధోని ఆల్ ఫ్రైడ్ గారు మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని వారికి శుభాశీస్సులు తెలిపారు. బాయి కాటి ప్రహ్లాద మాట్లాడుతూ పిల్లలకు చదువు, అవసరంతో ఉన్నవారికి సహాయం చేస్తున్న మహికిషర్ ఫౌండేషన్ చైర్మన్ కు సహాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇలాంటివారు సమాజంలో వారి వంతు బాధ్యతలను నిర్వహించడం అని హర్షణీయమని వీరికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఇవ్వటం వల్ల మంచి సమాజం ఏర్పడుతుందని పెద్దలకు అండగా ఉండటంవల్ల వారి మనసుకు స్వాలంబన అందుతుందని, ఇలాంటి అవకాశాలకు తోడుగా ఉన్నటువంటి సపోర్టర్స్ కి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు.సాంస్కృత కార్యక్రమం నిర్వహించినటువంటి పిల్లలకు బహుమతులను అందజేయడం జరిగినది.



### చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

### పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి): చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందన్నారు.. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒకరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.... ఏదైనా కారణం చేత 10 వ తేదిన మాత్రలు అందని పిల్లలకు 17 వ తేదీన మాత్రలను అందచేస్తారని కలెక్టర్ తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించారని, ప్రతి రోజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో వాటిని చదవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు . తెలిపారు.. భోజనం తినకముందు, తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.. అదే విధంగా గోళ్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల తన ఇంటి పక్కనే ఉందని, పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ప్రార్థన నిర్వహించే సమయంలో కానీ, పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి వెళ్ళేటప్పుడు విద్యార్థులు చాలా క్రమశిక్షణతో క్యూ లైన్ లో వెళ్లడం గమనించడం జరిగిందని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ నులిపురుగుల నివారణ పై ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్బిఎస్కె పిఓ డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# ఆ కాంట్రాక్ట్ వెనక టీటీడీ కీలక వ్యక్తులు.. త్వరలో మరిన్ని అరెస్టులు

తిరుమల లడ్డూ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు అరెస్ట్ అవ్వగా.. త్వరలోనే మరికొందరి అరెస్టులు ఉంటాయని సమాచారం.అమరావతి, ఫిబ్రవరి 10: తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది.దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com